నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# మంచిర్యాల
# కుమ్రం భీం ఆసిఫాబాద్

ఆదివారం 26 నవంబర్ 2023 | SUNDAY, NOVEMBER 26, 2023 | MANCHERIAL KUMURAM BHEEM ASIFABAD | పేజీలు PAGES : 12






ఖానాపూర్‌లో సీఎం కేసీఆర్ బహిరంగ సభ స్థలంలో ఏర్పాటు చేసిన టెంట్లు, కుర్చీలు

## ఖానాపూర్‌కు ప్రగతి ప్రదాత

- నేడు సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభ
- సిద్ధమైన హెలీప్యాడ్.. ఏర్పాట్లు పూర్తి
- పర్యవేక్షించిన అభ్యర్థి జాన్సన్ నాయక్, ఎమ్మెల్సీ విఠల్, సీనియర్ నాయకుడు రవీందర్‌రావు
- భారీ జన సమీకరణకు సన్నాహాలు

**ఎన్నికల ప్రచారంలో** భాగంగా ఆదివారం నిర్మల్ జిల్లా ఖానాపూర్ నియోజకవర్గానికి ప్రగతి ప్రదాత, సీఎం కేసీఆర్ రానున్న నేపథ్యంలో ప్రజాప్రతినిధులు, నాయకులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. ఇప్పటికే హెలిప్యాడ్ సిద్ధం చేయగా, సభా వేదికను శరవేగంగా నిర్మిస్తు న్నారు. మధ్యాహ్నం 12 గంటలకు ముఖ్యమంత్రి చేరుకోనుండగా, భారీగా జనాన్ని సమీకరించి సభను విజయవంతం చేసే పనిలో నిమగ్నమయ్యారు. శనివారం బీఆర్ఎస్ అభ్యర్థి జాన్సన్ నాయక్, ఎమ్మెల్సీ దండె విఠల్, సీనియర్ నాయకుడు రవీందర్‌రావు ఏర్పాట్లను పరిశీలించారు. **- నిర్మల్, నవంబర్ 25(నమస్తే తెలంగాణ)**

..2లో

# 3 గంటల కరెంటొద్దు.. 10 హెచ్‌పీ మోటర్లొద్దు..

.. మధ్యపేజీలో





**కర్షకులపై కక్ష గట్టిన కాంగ్రెస్ పార్టీ నాయకులు**

- మళ్లీ గోస పడడానికి సిద్ధంగా లేమని రైతుల మండిపాటు
- హస్తం గుర్తుకు అవకాశమిస్తే షాక్ తగలడం ఖాయమని వెల్లడి

**'ఎద్దు, ఎవుసం తెల్వనోడు** మాట్లాడితే గిట్లనే ఉంటది. తలుండదు, తోకుండదు.. వరికి ఎన్ని నీళ్లు అవసరమో తెలుసా.. వాణిజ్య తోటలకు, కూరగాయలు పండించడానికి ఎన్ని నీళ్లు కావాలో చెప్పగలరా.. అందరూ అగ్రనేతలే కదా.. ఇందులో ఎవుసం జేసినోడు ఒక్కడంటే ఒక్కడు లేరు. వాళ్లు వీళ్లు చెబితే మైకుల ముందు మొత్తుకోవడం తప్ప.. లెక్కలతో సహా చెప్పగలరా.. గదే కేసీఆర్ అయితే.. ముందు చూపుతో అంచనా ఏసి రైతన్నకు మేలు జేసే ఆలోచన జేస్తడు. ఆయన ఆలోచన నుంచి పుట్టిందే 24 గంటల నిరంతర ఉచిత కరెంటు. దిగ్విజయంగా అమలు చేయడంతో రైతు రాజయ్యాడు. గిప్పుడేమో కాంగ్రెసోళ్లు సాగుకు మూడు గంటల కరెంటు సాలని, 10 హెచ్‌పీ మోటర్లు పెట్టుకొని నీరందించాలని చెబుతున్నరు. ఎవడైనా ఆలోచన ఉన్నోడు గీ మాటంటడా.. అందుకే కాంగ్రెసోళ్లు అవకాశం కోసం చూస్తున్నరు. వాళ్లు అధికారంలోకి వచ్చేది లేదు.. సచ్చేది లేదు.. మళ్లీ బీఆర్ఎస్సే హ్యాట్రిక్ సాధిస్తది.' అని రైతులు ముక్తకంఠంతో నినదిస్తున్నరు. గాలి మాటలకు ఆగం కామని, ఆలోచించి ఓటు సద్వినియోగం చేసుకుంటామని తెలుపుతున్నారు. **- కుమ్రం భీం ఆసిఫాబాద్, నవంబర్ 25(నమస్తే తెలంగాణ)**

### 3 గంటల కరెంటు రైతులకు సరిపోదు



కుమ్రం భీం ఆసిఫాబాద్, నవంబర్ 25 (నమస్తే తెలంగాణ) : ఎవుసానికి 3 గంటల కరెంటు అస్సలు సరిపోదు. మా ప్రాంతంలో చిన్న చిన్న రైతులు ఎక్కువగా ఉన్నరు. అందరికీ ఐదెకరాల్లోపు భూములే ఉన్నయ్. వ్యవసాయం చేసే రైతులకు రోజూ మూడు గంటల కరెంటిస్తమని రేవంత్ రెడ్డి అంటున్నడు. 10హెచ్‌పీ మోటర్లు పెట్టుకోమంటున్నడు. ఇప్పటిదాకా రైతులెవరూ అంత పెద్ద మోటర్లు వాడుతలేరు. రైతులు వాడేది 3 హెచ్‌పీ మోటర్లే. 10 హెచ్‌పీ మోటర్లు వాడితే లోవోల్టేజీ సమస్యలు వస్తయ్. అందరూ రైతులు ఒకేసారి 10 హెచ్‌పీ మోటర్లు వాడితే ఇప్పుడున్న ట్రాన్స్‌ఫార్మర్లు సరిపోవు. ఇప్పుడు 24 గంటల కరెంట్ ఇస్తనే రైతులకు సరిపోతున్నది. 10 హెచ్‌పీ మోటర్లు పెట్టి మూడు గంటల కరెంట్ ఇస్తే, వ్యవసాయం చేయడం చాలా కష్టమౌతుంది. మూడు గంటల కరెంట్‌తో కనీసం రెండెకరాలు కూడా పారదు. గీ కాంగ్రెసోళ్లు అధికారంలోకి వచ్చేది లేదు.. సచ్చేది లేదుగని ఏది పడితే అది మాట్లాడుతున్నరు. అందుకే రైతులెవ్వలూ వారికి ఓటెయ్యరు.

**-సామెర జలపతి, చింతలమానెపల్లి మండలం**

# ధరణి ఎత్తేస్తే విధ్వంసమే..

.. మధ్యపేజీలో

**పాత పద్ధతొస్తే పల్లెల్లో నిత్యం భూ తగాదాలే..**

- కాంగ్రెసోళ్ల భూమాత పోర్టల్ సంపాదించుకోవడానికేనా..
- సీఎం కేసీఆర్ తీసుకొచ్చిన ధరణే బాగుందంటున్న రైతులు

**కాంగ్రెసోళ్లు ధరణి పోర్టల్** స్థానంలో భూమాతను తీసుకొస్తమంటున్నరు. అదే జరిగితే.. వ్యవసాయం, రైతన్న బతుకులు ధ్వంసమవుతాయి. డిజిటల్ వ్యవస్థ రద్దవుతుంది కాబట్టి సర్కారు వద్ద భూములు, రైతులు, పంట విస్తీర్ణం, దిగుబడి వంటి వివరాలు ఉండవు. ఫలితంగా ఎన్ని కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలనే లెక్క తేలదు. చివరకు పంటను అమ్ముకోవాలంటే దళారుల చుట్టూ తిరగాల్సి వస్తది. అష్టకష్టాలు పడి పండించిన పంటలను మద్దతు ధరకు కాకుండా దళారులు ఎంతిస్తే అంత తీసుకోవాల్సి వస్తది. ఏ సమాచారం లేదన్న సాకుతో రైతుబంధు, రైతుబీమా అన్ని నిలిచిపోయే చాన్స్ ఉంది. ఇంకా, ఎరువులు, విత్తనాలు కూడా సకాలంలో సరఫరా కాకపోవడంతో అన్నదాతలు అవస్థలు పడాల్సి వస్తుంది. మళ్లీ క్యూలైన్లు, జాగారాలు, టిఫిన్లు పట్టుకెళ్లి దుకాణాల వద్దనే పాత పద్ధతిలో ఉండాల్సిన దుస్థితి నెలకొనే పరిస్థితి ఉంది. గెట్టు పంచాయితీలు, భూ తగాదాలు అని ఠాణాలు, కోర్టుల చుట్టూ తిరగాల్సి వస్తది. **- కుమ్రం భీం ఆసిఫాబాద్, నవంబర్ 25(నమస్తే తెలంగాణ)**

### తహసీల్ ఆఫీసుల చుట్టూ తిరుగుడే అయితది..



కుమ్రం భీం ఆసిఫా బాద్, నవంబర్ 25 (నమస్తే తెలంగాణ) : ధరణిని తీసేస్తమని కాంగ్రెస్ పార్టీ అంటోంది. అంటే మళ్లీ పాత పద్ధతి తెస్తమని చెబుతున్నది. వీళ్లను నమ్ముకుంటే రైతులు మళ్లీ ఆగమవుడే. ధరణి పోర్టల్ ద్వారా అరగంటలో భూమి రిజిస్ట్రేషన్ అయితున్నది. 15 రోజుల్లోనే పాస్ బుక్ చేతికస్తున్నది. ఒక్క రూపాయి కూడా లంచం ఇవ్వాల్సిన పని లేదు. మన వేలిముద్ర వేస్తనే పోర్టల్ ఓపెన్ అవుతున్నది. మన భూమికి పెద్ద రక్షణ ధరణితో దొరికింది. గతంలో కార్యాలయాలు, అధికారుల చుట్టూ కాళ్లరిగేలా తిరిగినా పని కాకపోయేది. ఇగ దళారుల దందాతో రైతులెంత గోస పడ్డరో అందరికీ తెలుసు. గిప్పుడు మళ్లీ ధరణి తీస్తే గదే కథ షురూ అయితది. రైతులు భూమాత పోర్టల్‌ను వ్యతిరేకిస్తున్నరు. ఎన్నికల్లో కాంగ్రెస్‌కు బుద్ధి చెబుదామని చూస్తున్నరు. రైతు మంచిగుండాలంటే మళ్లీ సీఎం కేసీఆరే రావాలె.

**-జటోత్ హరిలాల్, లంబాడీ హెట్టి, చింతలమానెపల్లి మండలం**

# 'రైతుబంధు'కు లైన్ క్లియర్

**అనుమతిచ్చిన కేంద్ర ఎన్నికల సంఘం**

- మంగళవారం నుంచి రైతుల ఖాతాల్లో జమ
- కాంగ్రెస్ కుట్రలు పటాపంచలు
- బీఆర్ఎస్ పార్టీకి జై కొడుతున్న రైతన్నలు
- 11 విడుతల్లో అందిన సాయం రూ.8,349 కోట్లు
- ఆరు లక్షల పైచిలుకు మందికి చేకూరనున్న లబ్ధి

**పదకొండు విడుతల్లో రైతుబంధు సాయం..**

| | వానాకాలం(రూ.కోట్లు) | యాసంగి(రూ.కోట్లు) |
|---|---|---|
| మంచిర్యాల | 920 | 709.65 |
| నిర్మల్ | 1,226.16 | 954.14 |
| ఆసిఫాబాద్ | 983.76 | 804.48 |
| ఆదిలాబాద్ | 1,466.22 | 1,284.62 |
| మొత్తం | 4,596.14 | 3,752.89 |

**రైతుబంధును ఆపాలని** కాంగ్రెస్ పార్టీ చేసిన కుట్రలు పటాపంచలయ్యాయి. పెట్టుబడి సాయాన్ని యథాతథంగా అమలు చేయడానికి ఎన్నికల కమిషన్ అనుమతి ఇచ్చింది. అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా ఈనెల 29, 30 తేదీల్లో పంపిణీ చేయద్దని ఆంక్షలు విధించింది. ఆదివారం, సోమవారం ప్రభుత్వ సెలవులు ఉన్నందున మంగళవారం నుంచి డబ్బులు రైతుల ఖాతాల్లో పడనున్నాయి. తొలిరోజు ఎకరం లోపు భూమి ఉన్న రైతుల ఖాతాల్లో పెట్టుబడి సాయం పడనుంది. ఎన్నికల సంఘంతో కొట్లాడి పెట్టుబడి సాయం అందేలా చూసిన బీఆర్ఎస్‌కు జై కొడుతున్నారు. ఇప్పటి వరకు 11 విడుతలుగా 6.23 లక్షల మంది రైతులకు రూ.8.349.03 కోట్ల రైతుబంధు సాయం అందింది. ఈ దఫా రానున్న 12వ విడుతలో ఉమ్మడి జిల్లాలో 6 లక్షల పైచిలుకు మందికి లబ్ధి చేకూరనుంది. **- మంచిర్యాల, నవంబర్ 25(నమస్తే తెలంగాణ ప్రతినిధి)**